
మందమర్రి రూరల్ : అందుగులపేటలో పాటలపై స్టెప్పులేస్తున్న చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, విప్ బాల్క సుమన్


ఆసిఫాబాద్ : మార్కెట్‌లో పెద్దాయనకు మ్యానిఫెస్టో చూపిస్తున్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కోవలక్ష్మి

# కారు.. ప్రచార జోరు

## నియోజకవర్గాల్లో దూసుకెళ్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులు

- సభలు, సమావేశాలు, రోడ్‌షోలతో ముందుకు..
- ఊరూరా జనంతో మమేకం
- ఇంటింటా తిరుగుతూ ఓట్ల అభ్యర్థన
- పలుచోట్ల భారీగా చేరికలు

బీఆర్ఎస్.. ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నది. నామినేషన్ల ఘట్టం ముగియడంతో ప్రచారంపై మరింత దృష్టిపెట్టింది. సభలు, సమావేశాలతో ప్రజలకు చేరువైన పార్టీ.., ఇంటింటా ప్రచారంతో దూసుకుపోతున్నది. ఇందులో భాగంగా సోమవారం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్, బెల్లంపల్లి, మంచిర్యాల.., కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లో అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. ఊరూరా జనంతో మమేకమయ్యారు. కాగా, పలు చోట్ల వివిధ పార్టీల నుంచి నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు.


సిర్పూర్(టీ) : అచ్చెల్లి గ్రామంలో మహిళకు మ్యానిఫెస్టో వివరిస్తున్న సిర్పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేరు కోనప్ప తనయుడు కోనేరు వంశీ, బీఆర్ఎస్ నాయకులు


చెన్నూర్ : చెన్నూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


మంచిర్యాల టౌన్ : టీచర్స్ కాలనీలో ప్రచారం చేస్తున్న మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి దివాకర్‌రావు


లక్షెట్టిపేట : పార్టీలో చేరిన వారితో నడిపెల్లి ట్రస్ట్ చైర్మన్ విజిత్‌రావు


దండేపల్లి : తాళ్లపేటలో..

జన్నారం : పొనకల్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు




కోటపల్లి : ఎడగట్ల గ్రామంలో..